

## అశోక్ గౌడ్ బిజెపి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం
### ఎంపీ ఈటల రాజేందర్



సృజనక్రాంతి/ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: : దశాబ్దాలుగా కాటా అశోక్ గౌడ్ బిజెపి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. బిజెపి కొత్తపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా బిజెపి సమన్వయ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకుడు కాటా అశోక్ గౌడ్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలిసిన ఎంపి ఈటెల రాజేందర్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కొత్తపేట గ్రామానికి వచ్చి అశోక్ గౌడ్ మృతదేహంపై బిజెపి జెండాను కప్పి నివాళులు అర్పించారు. అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు బొల్లం యష్పాల్ గౌడ్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, తాళ్ల శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై అశోక్ గౌడ్ పార్తివదేవానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం సత్య నగర్ లోని స్మశాన వాటికలో అశోక్ గౌడ్ భౌతిక కాయాన్ని ఖననం చేశారు.



## కష్టపడి పని చేసే కార్యకర్తలను పార్టీ గుర్తించాలి
### వక్కలంక శ్రీనివాసరావు

సృజనక్రాంతి/ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: : క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేస్తున్నవారిని గుర్తించాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు అన్నారు. టీపీసీసీ కమిటీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ను కలిసి కాంగ్రెసు పార్టీని వీడకుండా 40 సంవత్సరాలుగా కష్టకాలంలో పార్టీకి అండదండగా పనిచేసిన వారికి గుర్తించి నామినేట్ పదవులు ఇవ్వాలని కోరారు. పార్టీలు మారిన వారు పదవులు రాకపోతే వెళ్లిపోతారని వారు పార్టీలో పని చేయడానికి పనికిరారని వారు పదవులు కాపాడుకోవడానికి పార్టీలో పదవి కోసం వస్తారు. పదవి ఇవ్వక పోతే వెళ్ళిపోతారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పుడూ పార్టీని విడిపోరని వారిని దృష్టిలో పెట్టుకొని వారిని గమనించి, మాలాంటి వారు చాలామంది పార్టీని పట్టుకొని చాలా కాలం నుంచి ఉన్నామని చైర్మన్, డైరెక్టర్ గాను పదవులు ఇవ్వాలని నీతి నిజాయితీగా పనిచేస్తున్న వారి గురించి ఆలోచించి పార్టీకి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు పదవులు ఇవ్వాలని కోరారు.

## సరూర్ నగర్ మండల ఎఐటియుసి అధ్యక్షులుగా బోయపల్లి రాములు గౌడ్



సృజనక్రాంతి/రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: సరూర్ నగర్ లో ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేస్తానని మండల అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో తను చేసిన సేవలను గుర్తించి మండల అధ్యక్షునిగా నియమించి నందుకు పార్టీ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మండల ప్రాంతంలో కార్మికుల పక్షాన నిలబడి సంఘాన్ని మరింత బలోపేతం చేసి కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి ఎల్లవేళలా చేస్తానని అన్నారు.



## బక్రీదు వేడుకలలో ఎమ్మెల్యే బీఎల్ఆర్

సృజన క్రాంతి/మిర్యాలగూడ రూరల్ : బక్రీద్ పండుగ సందర్భంగా మిర్యాలగూడ చిన్న మస్జీద్ కమిటీ అధ్యక్షులు పాషా ఆహ్వానం మేరకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బీ ఎల్ ఆర్) వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## బక్రీద్ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు

సృజన క్రాంతి మిర్యాలగూడ రూరల్ : మిర్యాలగూడ పట్టణము చిన్న మస్జిద్ కమిటీ అధ్యక్షులు . పాషా ఆహ్వానం మేరకు బక్రీద్ పండుగ పర్వదినం సందర్భం గా మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మరియు తిప్పన విజయ సింహా రెడ్డి లతో కలిసి శాసన మండలి చైర్మన్ . గుత్తా సుఖేందర్ రెడ్డి వారి స్వగృహమునకు వెళ్ళి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి వారు ఇచ్చిన విందులో స్వీకరించారు. వారి వెంట నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దామరచర్ల జడ్పిటిసి అంగోతు లలిత హాతీరాం నాయక్, కౌన్సిలర్ ఇలియాస్, రహీమ్, రామకృష్ణ, సైదులు బాబు, సలీం,మస్జిద్ కమిటీ సభ్యులు, రామకృష్ణ, సైదులు బాబు, సలీంలి తదితరులు ఉన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఏ మల్‌రెడ్డి రంగారెడ్డి

**సృజనక్రాంతి/రంగారెడ్డి :** అబ్దుల్లా పూర్ మెట్టు మండలం లోని పిగిలిపూర్ గ్రామం లో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, స్థానిక మండల,, మున్సిపాలిటీల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


**రామోజీరావు చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించిన ఈటల రాజేందర్. శైలజ కిరణ్ మరియు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈటల రాజేందర్ తో పాటు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు నవజీవన్ రెడ్డి, లచ్చి రెడ్డి, సురేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.**
**- సృజనక్రాంతి/రంగారెడ్డి**





బి.యన్.రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్ద గోని లక్ష్మీప్రసన్న గౌడ్ గారి జన్మదిన సందర్భంగా సామాజిక కార్యకర్త , మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి. శంకర్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త చేపూరి. శంకర్ ఎం.సరస్వతి, హెచ్. స్వప్న, పద్మనాయి, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
**- సృజనక్రాంతి/రంగారెడ్డి**

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే సబితా



సృజనక్రాంతి/రంగారెడ్డి : మహేశ్వరం నియోజకవర్గం లోని ఆర్కేపురం డివిజన్ లోని సౌభాగ్యపురం కాలనీ శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవాలయం లో జరుగుతున్న బ్రహ్మోస్తవాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ మరియు కాలనీ కమిటీ సబితమ్మ ను శాలువాతో సత్కరించి స్వామి వారి ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ కు చెందిన నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.




## మానవత శాంతి రథం ప్రారంభించిన దాత తోట వేంకటేశ్వరరావు

సృజనక్రాంతి/హనుమాన్ జంక్షన్ (విజయవాడ) : దాతలు దానశీలురు అభినందనీయులని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. సోమవారం మానవతా హనుమాన్ జంక్షన్ శాఖకు ఉచితంగా సేవలందించే నూతన శాంతి రథం కు తనవంతుగా 2,50,000 రూపాయలను ఖర్చు చేసిన తోట వేంకటేశ్వరరావు ను మానవత కార్యాలయంలో సభ్యులు సన్మానించారు. మానవత 5 , 50,000 లక్షల రూపాయలతో శాంతి రథం కోసం కొనుగోలు చేయగా దాత తోట వేంకటేశ్వరరావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 2,50,000 లక్షలు ఖర్చు చేశారన్నారు. సోమవారం శాంతి రథాన్ని తోట కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తోట పూర్ణ, గూడపాటి జయరామచంద్రారావు, పాబోలు గణేష్ బాబు , వేగిరెడ్డి సూర్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు, కళ్ళేపల్లి నారాయణరావు, వడ్డి రాజేశ్వరరావు, జే వి వి సత్యనారాయణ , బెజవాడ శ్రీరామ మూర్తి, రేవిణిశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం .. మంత్రి కొలుసు పార్థసారథి



సృజనక్రాంతి/హనుమాన్ జంక్షన్ (విజయవాడ) : కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు రాబోయే రోజుల్లో కష్టపడి పని చేస్తూ వారి కోరికలను నెరవేరుస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించి ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన ఆదివారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లో కొలువుదీరిన శ్రీ అభయ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ క్రమంలో ఆలయ అర్చకులు మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం ఆయన ఆలయం వెలుపల పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తూ కష్టపడి పనిచేస్తామన్నారు. కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత హనుమాన్ జంక్షన్ లోనికి ప్రవేశించిన మంత్రికి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు, పెదపాడు, నూజివీడు మండలాల కూటమి పార్టీ నాయకులు దయాల రాజేశ్వరరావు, చలమలశెట్టి రమేష్ బాబు, వేగిరెడ్డి పాపారావు, అట్లూరి శ్రీనివాసరావు, వేమూరి శ్రీనివాసరావు, మట్టా శ్రీను , సుంకర సుభాష్ చంద్రబోస్ ,నూతక్కి వేణు, అక్కినేని చందు, లింగం కిషోర్, దేవినేని డెలారా, అట్లూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ ప్రార్థనలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

సృజన క్రాంతి/నల్లగొండ టౌన్: బక్రీద్ పండుగ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. బక్రీద్ పండుగ అంటేనే త్యాగాలకు ప్రతీక అని, నల్గొండలో గత 30 ఏళ్లుగా హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అన్నదమ్ములుగా కలిసి ఉంటున్నారనీ, పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తామని, ముస్లింలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలలో చదువుకున్న ముస్లిం యువతీ యువకులకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అందరూ బాగుండాలని అల్లాను ప్రార్థిస్తున్నానని, పటిష్ట బందోబస్తుతో శాంతియుతంగా ప్రార్థనలు జరిగేలా చేసిన ఎస్పీ చందన దీప్తికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ముస్లిం సోదరులను బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్

**సృజన క్రాంతి/దేవరకొండ :** బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని నేడు చింతపల్లి మండల కేంద్రంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను కలిసి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ముస్లిం సోదరులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వార్థం అసూయ, రాగద్వేషాలలో విడిచిపెట్టి మానవుల్లో త్యాగనిరాతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అన్ని గుణాల కన్నా దాణగునమే ఉత్తమమైనది బక్రీద్ ముఖ్య సారాంశం. హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగ స్ఫూర్తిగా సమైక్యతను,సమానత్వాన్ని ఎమ్మెల్యే పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## అకాడమీ కలశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**సృజన క్రాంతి/దేవరకొండ :** మల్లేపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ అకాడమీ కళాశాలను ప్రారంభించి,కళాశాల యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేని కళాశాల యజమాని ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి కళాశాలలో బోధించే లెక్చరర్ కళాశాల యజమాన్యాన్నికి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా బోధన విధానంలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు కళాశాల యాజమాన్యానికి సూచించారు. అంతే కాకుండా ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ వహించి విద్యతో పాటు విజ్ఞానం పెంపొందించే విధంగా బోధన పరిజ్ఞానం కలిగిన అధ్యాపకులను నియమించుకోవాలని యాజమాన్యానికి సూచించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,%గ్రూజం% చైర్మన్లు డా.దూదిపాల వేణుధర్ రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,ఎంపిటిసి రామావత్ రాణి రాజు నాయక్,మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, జాలె నర్సింహా రెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్,మాజీ సర్పంచ్లు కుంభం శ్రీనివాస్ గౌడ్, మాద్గుల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యేకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొన్న
### - ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్



**సృజన క్రాంతి/దేవరకొండ :** చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామ శివారులో శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని,వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, వైస్ ఎంపిపి యాది గౌడ్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి, హరి నాయక్, మండల ప్రజా ప్రతినిధులు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

## దర్శకేందులు రాఘవేంద్రరావుకి అభిమాని చిరు కానుక



**సృజన క్రాంతి**/భీమవరం : ఆంధ్రప్రదేశ్ లో కూటమి విజయం సాధించిన సందర్భంగా వారి గురువర్యులు దర్శకేంద్రులు రాఘవేంద్రరావుకి వారి అభిమాని భీమవరంకు చెందిన బొండా రాంబాబు హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో చిరు కానుకను అందించారు. విజయదుంధుబి మ్రోగించిన్ కూటమి, రాఘవేంద్రుని మోమున మించెను మిసిమి అంటూ సైకిల్, గ్లాస్, కమలంతో ఉన్న కానుకను వారికీ అందించారు.